7006

**2*02FIA20**

# B.Com.General/Computer Applications/Accounting & Finance/Tax Procedures & Practice (CBCS) DEGREE EXAMINATIONS, SEPTEMBER - 2021

**(Examination at the end of Second Semester)**

## FINANCIAL ACCOUNTING

**Part - II: B.Com General/Computers**

***(Regulation 2020-21)***

**Time : 3 hours** **Maximum Marks : 75**

### SECTION-A

Answer any **FIVE** of the following. **(5×5=25)**

1. Straight line method
 స్థిర వాయిదాల పద్ధతి.
2. Causes of depreciation.
 తరుగుదలకు గల కారణాలు.
3. Meaning and purpose of creating reserves.
 నిధులు సృష్టించడం అర్థము మరియు భావము.
4. Characteristics of bills of exchange.
 హుండీ యొక్క ముఖ్య లక్షణములు.
5. Define Bill
 హుండీ నిర్వచించుము.
6. Normal loss and abnormal loss.
 సాధారణ నష్టం మరియు అసాధారణ నష్టం.
7. Valuation of closing stock in consignment.
 కన్‌సైన్‌మెంట్ లో ముగింపు సరుకు నిల్వ లెక్కకట్టడం.
8. Joint venture Vs. consignment.
 ఉమ్మడి వ్యాపారం Vs కన్‌సైన్‌మెంట్.

### SECTION-B

Answer any **FIVE** of the following, selecting **ONE** question from each unit. **(5×10=50)**

**UNIT-I**

9. a) A company purchased a machine on 1.01.2016 for Rs. 37,000 and paid erection charges of Rs. 8000. The estimated life of the machine was 10 years. The scrap value was Rs. 5000. The company closes the accounts on 31st December every year. Prepare machinery a/c under straight line method for four years.

 ఒక కంపెనీ 1.1.2016 తేదీన ఒక యంత్రాన్ని రూ. 37,000 లకు కొనుగోలు చేసి, దాని స్థాపన కోసం రూ. 8000 లు చెల్లించెను. యంత్రం జీవిత కాలం 10 సంవత్సరములు అని అంచనా. దాని రద్దు విలువ రూ. 5000 లు. కంపెని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 తేదీన ముగింపు లెక్కలు తయారు చేయుచున్నది. స్థిరవాయిదాల పద్ధతిలో 4 సంవత్సరాలకు యంత్రం ఖాతా చూపండి.

**(OR)**

 b) A company bought a machine on 1.1.2016 for Rs. 50000. on 1.07.2017 bought another machine for Rs. 10,000. On 1.04.2018 the machine purchased on 1.01.2016 was sold for Rs. 12,300 and another machine was installed at a cost of Rs. 60,000. The company

writes off 10% on written down value method. Every year on 31st December. Show the machinery account till 31.12.2019.

ఒక కంపెనీ 1.01.2016 తేదీన యంత్రాన్ని రూ. 50,000 లకు కొనుగోలు చేసినది. 1.07.2017 తేదీన మరో యంత్రాన్ని రూ. 10,000 లకు కొన్నది. 01.04.2018 తేదీన మొదటి యంత్రం 1.01.2016 కొన్నది పాడైపోవడం వలన రూ. 12,300 లకు అమ్మివేసెను. దాని స్థానంలో మరో యంత్రాన్ని రూ. 60,000 లకు కొనుగోలు చేసెను. కంపెనీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీన ముగింపు లెక్కలు తయారు చేయుచున్నది. సంవత్సరానికి 10% తరుగుదల రేటుతో తగ్గుచున్న నిల్వల పద్ధతిలో 31.12.2019 తేది వరకు యంత్రం ఖాతాను చూపండి.

## UNIT - II

10. a) From the following information, prepare bad debts a/c and doubt ful debts provision a/c.

| | 31.12.18 | 31.12.19 | 31.12.20 |
|---|---|---|---|
| Sundry debtors | 50000 | 1,00,000 | 80,000 |
| Bad debts | Nill | 4000 | 2000 |
| Provision for doubtful debts | 3% | 3% | 3% |

దిగువ సమాచారం ఆదారంగా రానిబాకీల ఖాతా, సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా తయారు చేయండి.

| | 31.12.18 | 31.12.19 | 31.12.20 |
|---|---|---|---|
| ఋణ గ్రస్తులు | 50000 | 100000 | 80000 |
| రాని బాకీలు | Nill | 4000 | 2000 |
| సంశయాత్మక బాకీల ఏర్పాటు | 3% | 3% | 3% |

(OR)

b) A firm desire to debts it's profit and loss account with a uniform figure every year in respect of repairs and renewals. It expect that considering the life of the asset in question Rs. 10,000 will be the average amount to be spent per year. Actual Repairs are Rs. 1000 in the first year, Rs. 2300 in the second year and Rs. 3700 in the third year. Show the provision for repairs and renewals, account.

ఒక సంస్థ సమానమైనటువంటి ఒకే మొత్తాన్ని ప్రతి సంవత్సరం మరమ్మత్తులు నవీకరణ ఖర్చులు క్రింది లాభనష్టాల ఖాతాను డెబిట్ చేయవలెనని నిర్ణయించినది. ప్రతి సంవత్సరం ఆస్తి జీవితకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం మరమ్మత్తులు రూ. 10000 వుండవచ్చునని అంచనా వేసినారు. అసలు మరమ్మత్తులు మొదటి సంవత్సరంలో రూ. 1000, రెండవ సంవత్సరంలో రూ. 2300, మూడవ సంవత్సరంలో 3700, మరమ్మత్తులు, నవీకరణ ఖాతాను చూపండి.

## UNIT - III

11. a) Amar sold goods for Rs. 10,000 to sunder on credit on 1st July 2020. Amar drew a bill of exchange on sundar for the same amount for three months. Sundar accepted the bill and returned it to Amar. Amar discounted the bill with his bank at 10% per annum on the same day. Sundar met his acceptance on Maturity. Write Entries in the books of Amar and Sunder.

అమర్ జులై1, 2020 తేదీన రూ. 10,000 సరుకులను సుందర్‌కు అరువుపై అమ్మినాడు. అదే మొత్తానికి అమర్ 3 నెలల బిల్లును సుందర్‌పై రానినాడు. సుందర్ ఆ బిల్లును అంగీకరించి అమర్‌కు తిరిగి పంపినాడు. అదే రోజున అమర్ ఆ బిల్లును తన బ్యాంకులో 10% నకు డిస్కౌంట్ చేసుకొన్నాడు. గడువు తేదీన సుందర్ బిల్లును ఆదరించాయి. అవసరమైన చిట్టా పద్దులను అమర్ సుందర్ పుస్తకాలలో రాయండి.

(OR)

b) Aditya drew an accommodation bill on Abhimanyu for Rs. 1600 for 3 months, discounts it at 5% and sends half proceeds to Abhimanyu. Abhimanyu also drew a bill on Aditya for Rs. 800 for 3 months, discounts it at 6% and sends half proceeds to Aditya. Aditya paid his acceptance on the due date. Abhimanyu became bankrupt and 25 paise were received as final dividend from his estate.

Write up the necessary Journal entries in the books of both the parties.

ఆదిత్య పరస్పర సర్దుబాటు బిల్లు రూ. 1600 లు 3 నెలలకు అభిమన్యు పై వ్రాసినాడు. దానిని 5 శాతమునకు డిస్కోంటు చేసి సగము సొమ్మును అభిమన్యుకి పంపాడు. అలాగే అభిమన్యు కూడ ఆదిత్యపై రూ. 800 లు 3 నెలలు బిల్లు వ్రాసి 6 శాతమునకు డిస్కోంటు చేసి, సగము సొమ్మును ఆదిత్యకు పంపాడు. ఆదిత్య తన అంగీకరాన్ని గడువు తేదినాడు చెల్లించాడు. అభిమన్యు దివాలా తీయగా అతని ఆస్తి నుండి రూ॥కి 25 పైసలు తుది నిర్ణయ సొమ్ముగా ఆదిత్యకు వచ్చింది.

ఈ వ్యవహారాలకు ఇద్దరి పుస్తకాలలో చిట్టాపద్దులు వ్రాయండి.

## UNIT - IV

**12.** a) Murali sent 50 Bicycles on Consignment to Deepthi invoiced at Rs. 800 each on 1st Jan 2019. She has paid the fallowing expenses Rs. 1350 fright, Rs. 600 Insurance, Rs. 1500 other expenses. on 5th January, she received a bill from Deepthi for Rs. 40,000. on Feb 20th Deepthi sent an account sales showing that all the bicycles have realized Rs. 1000 each. He incurred expenditure on carriage Rs. 500, warehousing Rs. 460, and Rs. 300 miscellaneous expenses. He charged commission at 10% on sales.

Prepare the books of consignor and consignee.

మురళి 50 సైకిళ్ళను ఒక్కో సైకిల్‌ను రూ. 800 లకు గాను దీప్తికి కన్‌సైన్‌మెంట్ పై జనవరి 1.2019 న పంపినారు. మురళి ఈ దిగువ ఖర్చులను చెల్లించినారు. రవాణా కు 1350, భీమా 600. ఇతర ఖర్చులు 1500 జనవరి 5 న మురళి ఒక బిల్ ను 40,000 లకు గాను దీప్తి పై అంగీకరించినారు. ఫిబ్రవరి 20 న దీప్తి అకౌంట్ సేల్స్‌ను పంపినది. మొత్తం సైకిల్ అమ్మకపు విలువ ఒకటికి 1000/- రవాణా ఖర్చులు 500/- గిడ్డంగి 460/- . ఇతర ఖర్చులు 300/- అమ్మకాలపై కమీషన్ 10%

కన్‌సైనార్ మరియు కన్‌సైనీ పుస్తకాలను తయారు చేయండి.

**(OR)**

b) Mohan of Madras consigned to khan of singapur goods on consignment 400 cases of stock invoiced price each case Rs. 450. Actual price of each case is Rs. 360. Mohan paid Rs. 2000 towards insurance, khan paid Rs. 1200 towards customs and Rs. 700 as selling expenses. Khan sold 300 cases for Rs. 1,47,000 and he is entitled 5% commission on sales. Khan sent the amount due by bank draft.

Prepare ledger accounts in the books of Mohan.

మద్రాస్‌కు చెందిన మోహన్ సింగపూర్ కు చెందిన ఖాన్ కు 400 కేసుల సరుకును కేసు ఒక్కొంటికి ఇన్వాయిస్ ధర రూ. 450. కన్‌సైన్‌మెంట్ పద్ధతి పై పంపెను. కేసు ఒక్కొంటికి అసలు ధర రూ. 360. మోహన్ భీమా నిమిత్తం రూ. 2000 చెల్లించినాడు. ఖాన్ రూ. 1200 దిగుమతి సుంకం మరియు రూ. 700 అమ్మకపు ఖర్చులు చెల్లించినాడు. ఖాన్ 300 కేసుల సరుకును రూ. 1,47,000 లకు అమ్మెను. అమ్మకాలపై 5% కమీషనుకు ఖాన్ అర్హుడు. ఖాన్ మోహన్‌కు ఇవ్వవలసిన సొమ్మును డ్రాఫ్టు ద్వారా పంపెను. మోహన్ పుస్తకాలలో ఆవర్జాలను తయారు చేయండి.

## UNIT - V

13. a) Mahesh and suresh entered into a joint venture sharing profits and losses in the ratio of 2:3 respectively. Mahesh is to purchase and supply 1000 meters of kashmir silk costing at the rate of Rs. 60 per meter and incurred packing expenses Rs. 200. Suresh received the stock and paid Rs. 500 towards carriage.

Suresh accepted a bill for 3 months for Rs. 20,000 drawn by Mahesh. The bill was discounted with the bankers at Rs. 19,750. Suresh sold the total stock for Rs. 75,000 and received 5% commission on sales.

Prepare ledger accounts in the books of Mahesh.

మహేష్ మరియు సురేష్ ఉమ్మడి వ్యాపారంలోనికి ప్రవేశించి వచ్చిన లాభనష్టాలను 2:3 నిష్పత్తిలో పంచుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. మహేష్ 1000 మీటర్ల కాశ్మీర్ సిల్క్‌ను ఒక్కొక్క మీటరు రూ. 60 చొప్పున కొని, రూ. 200 లను ఖర్చు పెట్టి సురేష్ కు పంపెను.

సురేష్ సరుకులను తీసుకోవడానికి రూ. 500 ఖర్చు పెట్టెను. మహేష్ వ్రాసిన రూ. 20,000 లు. మూడు నెలల బిల్లుకు సమ్మతి తెలిపెను. ఆ బిల్లును మహేస్ రూ. 19750 లకు బ్యాంకులో డిస్కౌంట్ చేసుకొనెను. మొత్తం స్టాకు సురేష్ 75,000 లకు అమ్మెను. అమ్మకాలపై 5% సాదారణ కమీషన్ లభించును. మహేష్ పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

**(OR)**

b) Hemanth, Revanth, samanth entered into Joint venture to devide profits equally. They bought goods from Ananth for Rs. 75,000. Hemanth contributed Rs. 30,000, Revanth Rs. 30,000, and samanth Rs. 35,000. as their capitals and these amounts were banked in a joint Bank Accounts. They settled the account with ananth by cheque and paid for carriage and other expenses Rs. 5,000. They sold goods for cash Rs. 50,000 and to vasanth on credit Rs. 40,000. Vasanth accepted a three months bill for Rs. 40,000. The bills receivable from vasanth was discounted at 5%. Hemanth was allowed a commission of 2% on sales for effecting the transactions. The final settlement between the parties was made by cheque. Prepare necessary ledger accounts.

హేమంత్, రేవంత్, సామంత్ లాభాలను సమంగా పంచుకునేటట్లు ఒక ఉమ్మడి వ్యాపారంలో ప్రవేశించినారు. వారు అనంత్ వద్ద నుండి రూ. 75,000 లకు సరుకు కొన్నారు. హేమంత్ రూ. 30,000 లు, రేవంత్ రూ. 30,000 లు. సామంత్ రూ. 35,000 వారి మూలధనంగా సమకూర్చి ఆ మొత్తమును ఉమ్మడి బ్యాంకు ఖాతాలో వేయడమైనది. వారు చెక్కు ద్వారా అనంత్ ఖాతాను పరిష్కారం చేసినారు. వారు రవాణా ఇతర ఖర్చుల క్రింద రూ. 5,000 చెల్లించినారు. వారు నగదుకు రూ. 50,000 ల సరుకును, అరువు మీద వసంత్‌కు రూ. 40,000ల సరుకును అమ్మినారు. వసంత్ రూ. 40,000 లకు 3 నెలల హుండీని అంగీకరించినాడు. వసంత్ నుండి వచ్చిన వసూలు హుండీని 5%కు డిస్కౌంట్ చేయడమైనది. ఈ లావాదేవీలు నడిపించినందుకు హేమంత్‌కు 2% కమీషన్ ఇవ్వవలెను. చెక్కు ద్వారా ఈ భాగస్థుల మధ్య తుది పరిష్కారం చేయడమైనది. అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.